www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 జూన్ 2025

5

తూర్పుగోదావరి



రుడా వైస్ చైర్మన్‌గా జెసి చినరాముడు



బాధ్యతలు స్వీకరిస్తున్న జెసి చినరాముడు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు రుడా వైస్ చైర్మన్‌గా గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ రుడా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన కేతన్ గార్గ్ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ అయిన విషయం విదితమే. ఈ సందర్భంగా సెక్రటరీ ఎవిఆర్.సాయిబాబ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జిబిఎస్ఎన్.మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.నాగేశ్వర, ఇతర అధికారులతో రుడా చేపట్టిన అభివృద్ధి అంశాలపై జెసి చిన్నరాముడు చర్చించారు.

విజ్ఞాన కేంద్రం, మ్యూజియం ప్రారంభం

పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి, రాజానగరం

సైన్స్ రంగంలో విశేష పరిశోధనలు చేసిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని గొరగనమూడికి చెందిన స్వామి జ్ఞానానంద పేరును విజ్ఞాన కేంద్రానికి పెట్టాలని యోచిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. రూ.15.20 కోట్లతో అభివృద్ధి చేసిన రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రాన్ని గురువారం కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కలెక్టర్ పి.ప్రశాంతితో కలసి మంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంచడానికి ఈ విజ్ఞాన కేంద్రం దోహదం చేస్తుందన్నారు. విజ్ఞాన కేంద్రాన్ని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం సహకారంతో నిర్మించినట్టు తెలిపారు. గోదావరి జిల్లాల్లో శాస్త్ర సాంకేతిక రంగంలో ఈ విజ్ఞాన కేంద్రం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని చెప్పారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. అంతకుముందు విజ్ఞాన కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎలు పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకష్ణారెడ్డి, నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ మ్యూజియం డైరెక్టర్ జనరల్ చౌదరి, విఐటిఎం డైరెక్టర్ సాజూ భాస్కరన్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ప్రొఫెసర్ డాక్టర్ కె.శరత్ కుమార్, డైరెక్టర్ శ్రీనివాస్, ఆర్‌డిఒ కృష్ణ నాయక్, జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు, జెడ్‌పి సిఇఒ లక్ష్మణరావు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అటవీ అకాడమీ శిక్షణా కేంద్రం ప్రారంభం

రాష్ట్రంలో 23 శాతం భూభాగం పచ్చదనంతో కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో అటవీ ప్రాంతాల అభివద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక దివాన్ చెరువు అటవీ శాఖ శిక్షణా కేంద్రంలో శాశ్వత భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో అటవీ అకాడమీ శిక్షణ కేంద్రం శాశ్వత భవనానికి రూ.18 కోట్లతో శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం పచ్చదనం కలిగిన ప్రాంతాల్ని అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 23 శాతం వరకు పెంచాలనే సంకల్పంతో క్యాబినెట్‌లో ప్రత్యేకంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా తొలిదశలో 50 శాతం మేరకు లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేసినట్టు తెలిపారు. రాజమహేంద్రవరంలోని తాత్కాలిక శిక్షణ కేంద్రంలో రూ.18 కోట్ల 34 లక్షలతో శాశ్వత శిక్షణా భవనానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎలు బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్‌పి డి.నరసింహ కిషోర్, ఎపిఎఫ్‌డిసి డాక్టర్ ఆర్‌పి ఖజూరియా, ఎపిసిసిఎఫ్ డాక్టర్ రాహుల్ పాండే, స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డాక్టర్ శాంతి ప్రియా పాండే, డాక్టర్ బి.విజయ్ కుమార్, బిఎస్ఎన్.మూర్తి, ఆర్‌ఎం టి.జ్యోతి పాల్గొన్నారు.

మంత్రి పవన్ కల్యాణ్‌కు ఘనస్వాగతం



మంత్రి పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రులు, అధికారులు

ప్రజాశక్తి - కోరుకొండ

మధురపూడి విమానాశ్రయం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురువారం శంకుస్థాపన చేయడానికి మధురపూడి వచ్చిన మంత్రి పవన్‌కు రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి నరసింహ కిషోర్, రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా భారీ కాన్వాయ్‌తో డిప్యూటీ సిఎం రాజమహేంద్రవరం బయలుదేరి వెళ్లారు.



వాడపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఎల్‌ఎ వెంకటేశ్వరరావు

కోర్టు కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కోర్టు కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. సకాలంలో కౌంటర్ ఫైళ్లు, అప్పీలు దాఖలు చేయాలని అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అన్ని విభాగాల హెచ్‌ఒడిలను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎయుడితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషినల్ కమిషనర్, హెచ్‌ఒడిలు పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ కోర్టు కేసులకు సంబంధించి అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు. అత్యధికంగా టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కనుక అధికారులు వారి పరిధిలోని కేసుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కోర్టు కేసుకు సంబంధించి ప్రాథమిక దశలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, సూచనలు కోర్టుకు అందజేసిన యెడల కోర్టు వారు ఆ కేసును అనుమతించబోరన్నారు. ఉత్తర్వులు వస్తే వాటిని అమలు చేసి పక్కాగా రికార్డు చేసుకోవాలన్నారు. చివరి ఉత్తర్వులు వచ్చాక దాన్ని అమలు చేయడం, లేదా సకాలంలో అప్పీలు వేయాలన్నారు.

జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

ప్రజాశక్తి -కొవ్వూరు

జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది. నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తుండడంతో జిల్లావ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. గడిచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా 8:30 గంటలకు 29.8 మిల్లీ మీటర్ల సరాసరి వర్షపాతం నమోదయ్యింది. ఈ సీజన్‌లో ఇదే గరిష్ట వర్షపాతం. గరిష్ఠంగా రాజానగరంలో 48.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. కోరుకొండలో 44.2, రాజమహేంద్రవరం రూరల్‌లో 42.8, తాళ్లపూడిలో 41.6, కొవ్వూరులో 38.6, రాజమహేంద్రవరంలో 36.8, అనపర్తిలో 36.2, రంగంపేటలో 35.8, సీతానగరంలో 35.0, చాగల్లులో 31.2, గోపాలపురంలో 31.0, నిడదవోలులో 28.2, నల్లజర్లలో 25.4, దేవరపల్లిలో 18.4, కడియంలో 17.8, గోకవరంలో 16.4, పెరవలిలో 15.6, ఉండ్రాజవరంలో 12.4, బిక్కవోలులో 10.4 మిల్లీమీటర్లు చొప్పున వర్షపాతం నమోదయ్యింది.

గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాలు

ప్రజాశక్తి -కొవ్వూరు

వాడపల్లిలోని జ్యోతిరావు పూలే బిసి హాస్టల్ శాశ్వత భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. గురువారం గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని సేకరించి, భవన నిర్మాణాలు చేపడతామన్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు బిసి సంక్షేమ శాఖ మంత్రికి అందజేశామని ఆయన తెలిపారు. హాస్టల్ వసతులను పరిశీలించి విద్యార్థులను సౌకర్యాల గురించి ఆరా తీశారు. భోజన సదుపాయాలు, నాణ్యతను పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా తాము వసతులను, విద్యా అవకాశాలను మెరుగు పరుస్తున్నామని విద్యార్థులంతా ఉన్నత ర్యాంకులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాకర్ల నారాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నేతలకు సన్మానం

ప్రజాశక్తి-చాగల్లు


మండలంలోని టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్ చౌదరిని స్థానిక పార్టీ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. చాగల్లు పాటమ్మ పేటలో బిసి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.50 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేయడానికి కృషి చేసినందకు వారికి బిసి సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేతా సాహెబ్, పట్టణ అధ్యక్షుడు దొంగ రామకృష్ణ, దొంగ శ్రీనివాస్, కోడి చంటియ్య, సానబోయిన అర్జునరావు, దొంగ గంగాజలం, చెల్లబోయిన వెంకట్ రెడ్డి, జుత్తిగ వీరకృష్ణ, దొంగ దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

వృద్ధురాలికి రేషన్ అందజేత

ప్రజాశక్తి-తాళ్లపూడి

వికలాంగులు, వృద్ధులకు మంచంపై ఉన్న వారి ఇళ్లకే వెళ్లి రేషన్ అందించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ప్రక్కిలంకలో ఒక వృద్ధురాలి ఇంటికి ఆర్‌డిఒ రాణి సుస్మిత నేరుగా వెళ్లి రేషన్ అందించారు. వృద్ధులకు జులై రేషన్ ఐదు రోజులు ముందుగానే అందించాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తాళ్లపూడి మండలంలో గురువారం రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ నేరుగా రేషన్ అందించడంతోపాటు గ్రామంలో జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రక్కిలంక వచ్చిన ఆర్‌డిఒ గ్రామ సచివాలయంలో ఇసుక డీ సిల్టేషన్‌పై చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. తహశీల్దారు లక్ష్మీ లావణ్య, ఆర్ఐ రామకృష్ణ, మైన్స్ ఎడి ఫణి భూషణ్ రెడ్డి, విఆర్ఒ విజయ కుమారి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర. ఆర్.కె. అధ్యక్షతన నిర్వహించిన దినోత్సవంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి గంధం సునీత పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు యుక్త వయసులో ఉత్సాహంగా, చురుకుగా ఉంటారని కొత్త అలవాట్లు వైపు మొగ్గు చూపుతారని, ఫలితంగా ప్రమాదకర వ్యక్తుల ద్వారా మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, గురువుల మార్గదర్శకత్వంలో మంచి చెడును అవగాహన చేసుకుని ప్రవర్తించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, నివారణ మార్గాలు గురించి ఉదాహరణలతో సమగ్రంగా వివరించారు. అంతర్జాతీయ సజ్జన సమాజ్ స్థాపకుడు ఆచార్య ఎం.ఎ.అభిలాష్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్.లావణ్య మాట్లాడారు.

కొవ్వూరు యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి ఆరోగ్యాన్ని, బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఆర్‌డిఒ రాణి సుస్మిత సూచించారు. డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ఎక్సైజ్ సిఐ కె.సత్యనారాయణ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరంగా తీసుకునే చర్యల గురించి వివరించారు. మత్తు పదార్థాలు వాడినా, అమ్మినా శిక్షార్హులవుతారని సూచించారు. ప్రిన్సిపల్ జె.సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఎబిఎన్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. రూరల్ సిఐ కె.విజయ్ బాబు, ప్రిన్సిపల్ ఎం.రామ్మోహన్, వైస్ ప్రిన్సిపల్ వై.రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్ సమిశ్రగూడెంలోని వికాస్ కాలేజీల్లో విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు విషవలయాన్ని చేదించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఆర్.జైరామ్, సిబ్బంది పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో పాల్గొన్న జడ్జి గంధం సునీత

నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు మద్యం మాదక ద్రవ్యాల నుండి యువతను కాపాడుకుందాం.. డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో యు.బాల రాజు, ఎం.ప్రసాద్, టి.దీపు, టి.రాజు, పోసి నాగయ్య, చంద్రరావు, జి.రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-గోకవరం

రంప ఎర్రంపాలెంలో జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను స్థానిక పాఠశాల హెచ్ఎం కె.అబ్బులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేసిన గంధం ప్రమీలారాణి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పని చేసిన ఎస్‌విఎన్.ప్రసాద్, రమేష్, గణిత ఉపాధ్యాయులు నాగభూషణం, ఎన్ఎస్ ఉపాధ్యాయులుగా పని చేసిన ఆంజనేయులు, పిఎస్ ఉపాధ్యాయులుగా పని చేసిన ఎం.రమేష్, పీడీగా పని చేసిన విజయ్ కుమారి, హిందీ టీచర్‌గా పని చేసిన సరళ కుమారిని ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనొయాడారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరికీ గ్రామ పెద్దలు, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు వారిని సత్కరించి వారి సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎంలు వెంకటేశ్వరరావు, వైసిపి మండల పాటి రాంబాబు, జనసేన నాయకులు నాని, పిఎంసి చైర్మన్ గంటా శ్రీనివాస్, పెనుగొండ సత్యాయనందం, కాకర విష్ణు, సీనియర్ ఉపాధ్యాయులు కె.నారాయణ, ఎంఎస్.రత్నరాజు, పెదిరెడ్ల రాజు, రాంబాబు, కె.లక్ష్మీకాంతం, పి.కుమారి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నాగేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

తాళ్లపూడి : పెద్దేవం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు కవల నాగేశ్వరరావు తండ్రి గారయ్య ఇటీవల మృతి చెందడంతో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు గురువారం నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. గారయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మోషేన్ రాజు వెంట వైసిపి నాయకులు కొటారు సత్యనారాయణ, గూడా విజయరాజు, బి.సుబ్బారావు, గండి రాంబాబు, కె.దుర్గారావు, పి.శ్రీను, రవి, బి.శ్యామ్, మహేష్ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని తద్వారా గ్రామంలో అంటు వ్యాధులకు గురికాకుండా జాగ్రత్త పడాలని పంచాయితీ కార్యదర్శి ఎ.అమ్మిరాజు సూచించారు. గురువారం ఉదయం పంచాయితీ సిబ్బందితో గ్రామంలో పారిశుధ్యం గురించి సమీక్షించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో ఇళ్ల రోడ్ల కొద్దిపాటి వర్షానికే ముంపుకు గురవుతున్నాయని గ్రామస్తులు కార్యదర్శి దృష్టికి తీసుకురాగా పరిస్థితి ఉన్నతాధికారులకు తెలిపామని, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కార్యదర్శి అమ్మిరాజు తెలిపారు.

వెంకట్రావుకు కేంద్ర మంత్రి అభినందన

ప్రజాశక్తి-కడియం

పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న కడియపులంక శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత పుల్లా వీర వెంకట్రావును కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అభినందించారు. గురువారం రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్ట్ పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి షెకావత్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మధురపూడి విమానాశ్రయంలో సత్యనారాయణ ఘనంగా స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నర్సరీ రంగ అభివద్ధికి, పర్యావరణ పరిరక్షణకు పుల్లా వీర వెంకట్రావు చేస్తున్న సేవలను తెలుసుకున్న కేంద్రమంత్రి ఆయనను అభినందించారు. ముద్రగడ జమ్మి, గట్టి నరసయ్య, పంతం దుర్గాప్రసాద్, పాఠంశెట్టి రవి, ఈలి గంగారావు, ఈలి బేబీ పాల్గొన్నారు.

వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-పెరవలి

అన్నవరప్పాడులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ తనిఖీదారు జి.సత్య వరప్రసాద్ పర్యవేక్షణలో గురువారం హుండీల అదాయం లెక్కించారు. 43 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.4,19,717, అన్నదానం హుండీ ద్వారా రూ.13,837 ఆదాయం లభించినట్టు ఇఒ ఎం.రాధాకృష్ణ తెలిపారు.

తల్లీ బిడ్డ మృతిపై విచారణ

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం సిహెచ్‌సిలో పురుడు పోసుకున్న తల్లి, బిడ్డ మృతి చెందిన సంఘటనపై రాజమహేంద్రవరం జిజిహెచ్ వైద్యాధికారులు అక్కమాంబ, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ గురువారం సమగ్ర విచారణ చేపట్టారు. మండలంలోని వేలచింతలగూడెంకు చెందిన వారా లక్ష్మి (25) 2వ కాన్పు ప్రసవం కోసం ఈ నెల 24న ఉదయం 11 గంటలకు గోపాలపురం సిహెచ్‌సిలో చేరారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రుబీనా, ఎనస్థీషియా వైద్యులు రాణి ఆసుపత్రిలో పురుడుపోసేందుకు సిద్ధం చేశారు. మత్తు ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే లక్ష్మి స్పృహ కోల్పోతున్నట్లు గమనించిన వైద్యసిబ్బంది ఆమెకు వెంటనే ఆక్సిజన్ అందించి 108 వాహనంలో హుటాహుటిన రాజమహేంద్రవరం తరలించినట్టు తెలిపారు. అక్కడ వైద్యులు లక్ష్మిని పరిశీలించి వెంటనే ప్రసవం కోసం ఆపరేషన్ చేసే సరికి నవజాత శిశువు చనిపోయినట్టు నిర్ధారించారు. అదే సమయంలో లక్ష్మి మతి చెందినట్టు నిర్ధారించారు. దీనిపై విచారణ చేపట్టిన అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

రిపోర్టర్ గాబ్రియేల్‌కు పలువురి నివాళి

ప్రజాశక్తి గోపాలపురం

రిపోర్టర్ టి.గాబ్రియేల్ ఇటీవల అకాల మతి చెందడం బాధాకరమని మండలం ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు సంతాపం తెలిపారు. గురువారం గాబ్రియల్ కుటుంబాన్ని వారు పరామర్శించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంగన్‌వాడీ స్కూల్లో రెడీనెస్ కార్యక్రమం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలోని ఎస్‌టి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం స్కూల్ రెడీనెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎం.ఆశారోహిని మాట్లాడుతూ మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించడం వల్ల పిల్లల అభివృద్ధి మైలురాళ్లు, భాషాభివృద్ధి, మానసికాభివృద్ధి, సామాజికాభివృద్ధి వంటివి పెంపొందించడానికి దోహదపడతాయని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ సిహెచ్.లక్ష్మి, ఉపాధ్యాయులు అంజిబాబు, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.పద్మావతి, జి.మాధవి, ఎంవిఎల్.సుజాత, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

పిసిసి ఛీఫ్ షర్మిల సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చాగల్లు

పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల శుక్రవారం సీతంపేటలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు వస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయాలనికాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి ప్రభాకర్ చౌదరి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొనిగే రాంబాబు కోరారు.

చింతా మోహన్‌ను నియమించాలి

ఎపి కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పాలకుర్తి ప్రభాకర్ చౌదరి కోరారు. ఆయనను నియమిస్తే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తారని కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఆశిస్తున్నారని తెలిపారు.

ఎపి పీజీ సెట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కొవ్వూరు

ఎపి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాల్లో కొవ్వూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎస్‌కె.షాజహాన్ కంప్యూటర్ సైన్స్‌లో 14వ ర్యాంకును, భౌతిక శాస్త్రంలో టి.హిమదుర్గ 29వ ర్యాంకును, ఎ.భార్గవి 84 ర్యాంకు, కె.ఉదయ భాస్కర్ రసాయన శాస్త్రంలో 144 ర్యాంకు, సయ్యద్ ఆదామ్‌వలీ 610వ ర్యాంకు సాధించారు. గురువారం ఎబిఎన్ పిఆర్‌ఆర్ కాలేజీ ప్రిన్సిపల్ రామ్మోహన్, ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. ఫిజిక్స్ విభాగం హెచ్‌ఒడి ఎ.శ్రీనివాసులు, వై.రమేష్, బి.సత్యనారాయణ, ఎం.అనూషాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి, ఉండ్రాజవరం

దేవరపల్లి సెక్షన్ బుచ్చియ్యపాలెం, అచ్చయ్యపాలెం, కొత్తగూడెం, దుమంతునిగూడెం, సుబ్బరాయపురం. గౌరీపట్నం, దుద్దుకూరు, కొండగూడెంలో విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

ఉండ్రాజవరం సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం, శుక్రవారం విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తామని నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు తెలిపారు. ఉండ్రాజవరం, తాడిపర్రు, వెలగదుర్రు, చిలకపాడు, సత్యవాడ గ్రామాల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు వైసిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-పెరవలి

వైసిపి విస్తత స్థాయి సమావేశం శుక్రవారం మధ్యాహ్నం కాతేరు తిరుమల స్కూల్ వద్ద ఉన్న వెంకటాద్రి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ హాజరవుతారని, సమావేశానికి కార్యకర్తలు, నాయకులు హాజరవ్వాలని పార్టీ నాయకులు కె.సీతారామ్‌ప్రసాద్, వీరమల్లు సత్యనారాయణ, జెఎస్‌వి కన్వీనర్ రామడుగుల సూర్యనారాయణ పంతులు పిలుపు నిచ్చారు.

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం



అమలాపురంలో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

అంతర్జాతీ య మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో అవగాహనా ర్యాలీలు గురువారం నిర్వహించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం అనే నినాదంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. **అమలాపురం:** ప్రజలు మత్తు పదార్థాల కు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనం లో పయనిస్తోందని ఆ లాంటి చోట సామాజిక, మానసిక, శారీరక అనా రోగ్యాలు తలెత్తి భవి ష్యత్తును కుంగదీసే ప్రమాదం ఉందని జిల్లా కలెక్ట ర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యం అనే నినాదంతో "మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండి ప్రాణాలను కాపాడుకుం దాం "అనే ఇతివృత్తంతో అవ గాహన ర్యాలీని నిర్వహిం చారు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినో త్సవాన్ని పురస్కరిం చుకుని యువతను ఉద్దేశించి డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థిని, విద్యార్థులచే ఆర్‌డిఒ కె.మాధవి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ఎస్‌కెడివి. ప్రసాద్, డిఎస్‌పి టిఎస్ ఆర్ కె ప్రసాద్, డిఇఓ షేక్ సలీం బాషా, డిఎంహెచ్‌ఒ దుర్గారావు దొర, ఐసిడి ఎస్ పిడి శాంతి కుమారి, వికాసా జిల్లా మేనేజర్ జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ముమ్మిడివరం ఎస్ఐ జ్వాలా సాగర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని సిఐ మోహన కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ఎంవివి రవీంద్ర బాబు(పోలవరం), అవినాష్ (క్రైం కోస్) పోలీస్ సిబ్బందితో పాటు టిడిపి మండల నాయకులు గుత్తుల సాయి, గోలకోటి దొరబాబు, అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మాదకద్రవ్యాలు లేని సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా రామచంద్రపురంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహనా ర్యాలీ మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు,యువతతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్ఐ లు నాగేశ్వరరావు, లక్ష్మణ్, భుజంగరావు, ఎక్సైజ్ సీఐ, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణంలో టౌన్ సిఐ డి.సురేష్ పర్యవేక్షణలో ఎస్ఐ చంటి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని ఎంఎల్ఎ వేగుళ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డల అలవాట్లను గమనించుకోవాలని మందు, గంజాయి వంటి ప్రమాదకర అలవాట్లు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మండపేట టౌన్ సిఐ డి.సురేష్ పర్యవేక్షణలో టౌన్ ఎస్.ఐ చంటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మండపల్లి దొరబాబు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మండపేట టౌన్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో అవగాహనా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



ముమ్మిడివరంలో పాల్గొన్న పోలీసులు, అధికారులు, సిబ్బంది



మండపేటలోని అవగాహనా ర్యాలీలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామంలో గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుర్గాడ గ్రామంలో నివాసం ఉంటున్న ములగపాటి విజయకుమార్(24) ఆరేడేసిలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను ప్రేమించిన అమ్మాయి ఇటీవల మృతి చెందింది. దీంతో మనస్తాపానికి గురైన అతడు మంగళవారం ఇంటి వద్ద గడ్డి మందు తాగాడు. కుటుంబీకులు గుర్తించి అతనిని పిఠాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే అతని పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. అతని తల్లి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

సారా బట్టీలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి శివారు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సారా బట్టీలపై పోలీసులు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో 200 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. రౌతులపూడికి చెందిన గొలుసు గోవింద, పెంకె శ్రీను, సడిగట్ల శ్రీను, గొంప యేసులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారిని తుని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీ స్వాధీనం

ప్రజాశక్తి - కొవ్వూరు

ఏ విధమైన బిల్లులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఆరు యూనిట్ల లారీని గురువారం పట్టుకున్నామని డివిజనల్ టాస్క్ ఫోర్స్ ఎఎస్ఐ జిఆర్‌కె.గంగాధర్ తెలిపారు. సామర్థ్యానికి మించి అధిక లోడుతో ఇసుక రవాణా చేసినా, అక్రమంగా బిల్లులు లేకుండా ఇసుక రవాణా చేసినా వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

అన్నదేవరపేటలో గురువారం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గాయాల పాలయ్యాడు. తాళ్లపూడి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నదేవరపేటకు చెందిన కొయ్య ముత్యాలు (25) దాగూర్ ఫ్యాక్టరీలో విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఎస్‌కె.సుధీర్ బైకుపై వెళుతూ రెండు బైకులూ ఢీకొనడంతో ముత్యాలు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాల పాలైన సుధీర్‌ను 108 వాహనంలో గోపాలపురం ఆసుపత్రి తరలించామని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేవారు తప్పనిసరిగా హెల్మెట్‌ను వినియోగించాలని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని కాట్రావులపల్లిలో హెల్మెట్ ధారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం తలకు గాయం కావడం ద్వారానే చనిపోతున్నారన్నారు. తలకు గాయం కాకుండా ఉండేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అనంతరం గ్రామ టిడిపి నాయకులు మునిరెడ్డి నాగేశ్వరరావు 12 మందికి హెల్మెట్లను లాటరీ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘునాథరావు, సిబ్బంది, సోషల్ యాక్టివిటీ యడ్లపల్లి రమేష్, సుంకర సీతారాముడు, పి.ధర్మానంద్‌కుమార్‌శాస్త్రి పాల్గొన్నారు.

వాటర్ వర్క్స్ పనుల తనిఖీ

ప్రజాశక్తి - పెద్దాపురం

సాంబమూర్తి రిజర్వాయర్ వాటర్ వర్క్స్ పనులను గురువారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ సాయిప్రసాద్ వాటర్ వర్క్స్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ పివి.సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ త్సలికి సత్యభాస్కర్ పాల్గొన్నారు.

త్వరలోనే సురక్షిత తాగునీరు

ప్రజాశక్తి - తాళ్లరేవు

త్వరలోనే కోరంగి పంచాయతీ బొడ్డు చినవెంకటాయపాలెం ప్రజలకు సిపిడబ్ల్యు పథకంలో సురక్షిత తాగునీరు అందిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుకీర్తి తెలిపారు. గురువారం బొడ్డు చిన వెంకటాయపాలెం కుళాయి చెరువు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కుళాయి చెరువులో ఉన్న చేపలు చనిపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతుందని, చెరువులో ఉన్న నీరు పూర్తిగా బయటకు తరలించి చెరువు క్లీనింగ్ చేపట్టినట్లు తెలిపారు. మరో పది రోజుల్లో సురక్షిత తాగు నీటిని ప్రజలకు అందిస్తామని అన్నారు. అప్పటి వరకు రోజు విడిచి రోజు రా వాటర్‌ను ఫిల్టర్ ద్వారా శుభ్రం చేసి, క్లోరినేషన్ చేసిన తర్వాత కుళాయిల ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజెవి. రమణ, స్థానిక నాయకులు పెయ్యల శ్రీనివాస్, కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీ నరసింహా రాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు వైదాడి శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు టేకుమూడి లక్ష్మణ రావు, పొన్నమండ రామలక్ష్మి పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలంటూ ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

తమకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ సచివాలయాల్లోని మహిళా పోలీసులు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పకు వినతిపత్రం అందజేశారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని మహిళా పోలీసులు అచ్చంపేటలో ఎంఎల్ఎను కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు మాట్లాడుతూ తమకు జరిపే బదిలీలు పారదర్శకంగా జరిగే విధంగా చూడాలన్నారు. అలాగే తాము మదర్ డిపార్టుమెంట్లో పని చేసే విధంగా ఏర్పాటు చేయాలనికోరారు.

మృతుని కుటుంబానికి మంత్రి సుభాష్ సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామానికి చెందిన చవ్వాకుల సతీష్ ఇటీవల మృతి చెందారు. ఆయన మరణంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయం కూటమి నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి గురువారం మృతుడు సతీష్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేల చెక్కు అందజేశారు. కష్టంలో ఉన్న తమకు సాయం చేసిన మంత్రి సుభాష్ కు కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



రూ.20 వేల చెక్కు అందజేస్తున్న మంత్రి సుభాష్



గాయపడిన ఫోటోగ్రాఫర్ కు నిత్యావసర సరుకులు అందజేస్తున్న అసోసియేషన్

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

లూయిస్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు ఫోటోగ్రాఫర్ పరమట బాల దుర్గా వెంకటరమణ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయాలు పాలై ఇబ్బందులు పడుతున్నాడు. గాయాలు పాలైన వెంకటరమణకు గురువారం గొల్లవిల్లి లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ సాయం అందించింది. వెంకటరమణకు నిత్యావసర సరుకులను అసోసియేషన్ మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జానా భవాని శంకర్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బొక్కా పుల్లంశెట్టి, మట్టపర్తి సురేష్,జంగా రవికుమార్, చోడిశెట్టి ఆదినారాయణ, ఎ.వెంకటేశ్వరరావు ఎం.ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, సూదా వెంకట రత్నం,పోలినాటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యా సామగ్రి అందిస్తున్న దాత నరేష్, ఎంఇఒ అప్పాజీ

పాఠశాలలో విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

కంద్రిక పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పారిశ్రామికవేత్త రావాడ సత్తిబాబు తనయుడు నరేష్ ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా వివిధ రకాల నోట్ బుక్స్, స్లేట్స్, పెన్నులు, తదితర విద్యాసామగ్రిని ఎంఇఒ బి.అప్పాజీ చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది దాత రావాడ నరేష్ పాఠశాలకు విద్యార్థులకు చేయూత కోసం విద్యాసామగ్రిని సహృదయంతో అందిస్తున్నందుకు పాఠశాల హెచ్‌ఎం, యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు దాత ఔనత్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ అరవాలమ్మ, కమిటీ మెంబర్ గోపికృష్ణ, గుత్తుల కిరణ్, సిఆర్‌ఎంటి జ్యోతి, ఉపాధ్యాయుడు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మరాజు చెరువు ఆయకట్టు కాలువల పూడిక తీత పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలువల ఆధునికీకరణను విస్మరించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు కాలువల పూడికతీత పనులకు రూ.66 లక్షలు, పుష్కర కాలువ పూడికతీత పనులకు రూ.40 లక్షలు, చెరువుల ఆధునికీకరణ పనులకు రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అనంతరం పేరవరంలో జల జీవన్ మిషన్ నిధులు రూ.28.60 లక్షలతో నిర్మించనున్న రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, నీటి సంఘాల నాయకులు ఎస్‌జివి.సుబ్బరాజు, సామంతుల కిషోర్, జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, పెంటకోట మోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ వి.సాయి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాఘవపట్నంలో గ్రామసభ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని సబ్ ప్లాన్ ఏజెన్సీ ప్రాంతమైన రాఘవపట్నం గ్రామ పంచాయతీలో గురువారం ఎంపిడిఒ శివరామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు రౌతులపూడి నుంచి రాఘవపట్నం గ్రామం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని, విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ సభలో సర్పంచ్ రాయిపల్లి లోవరాజు, తహశీల్దార్ నరేష్, ఎంఇఒ-2 గాడి కొండబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ గౌతమ్‌కుమార్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎల్ఎ ఆనందరావు పుట్టినరోజు వేడుకలు



గున్నేపల్లి అగ్రహారంలో పాల్గొన్న సర్పంచ్ రాము తదితరులు

ప్రజాశక్తి - యంత్రాంగం

అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పుట్టినరోజు వేడుకలను గురువారం పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. **అమలాపురంరూరల్:** మండలంలోని గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు 58వ పుట్టినరోజు వేడుకలు గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రావు రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కూటమి నాయకులు,గ్రామ సచివాలయ సిబ్బంది సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వీరంతా ఎంఎల్ఎకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి శ్రీరామ్ మూర్తి, వార్డు సభ్యులు సీతారామయ్య, చల్లంగి శ్రీను, నాగభూషణం, బూత్ కన్వీనర్లు విత్తనాల ప్రసాద్, కేతావేరా స్వామి, చొల్లంగి సాయిబాబు, కడలి రవికుమార్, ప్రసాద్ రావు, పెద్దిరెడ్డి రామకృష్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పుట్టినరోజు వేడుకలను కూటమి నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించి సేవా కార్యక్రమాలను జరిపారు. గొల్లవిల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం టిడిపి, జనసేన గ్రామ కమిటీల అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు, గుత్తాల సుభాష్ చంద్రరావు, నీటి సంఘం అధ్యక్షుడు నల్లా సత్యనారాయణ, నాయకులు గోలకోటి సత్తిరాజు,అడబాల సత్యనారాయణ, మద్దింశెట్టి సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.



గొల్లవిల్లిలో ఎంఎల్ఎ ఆనందరావు పుట్టినరోజు వేడుకలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట ఎస్ఎస్ 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధి లో 11 కెవి పలివేల ఫీడర్ లైన్ ట్రీ కటింగ్ కారణంగా శుక్రవారం పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపాలెం, కండ్రిగ, పులుసు గంటివాటిపేట, నక్కవారిపేట, అవిడి ప్రధాన రహదారి, అవిడి గ్రామం, అవిడి పుల్లేవారిపేట, అవిడి డ్యాం సెంటర్, 11 కెవి మందపల్లి లైన్ ట్రీ కటింగ్ కొరకు పనసలదొడ్డి, చిన్నగులపాలెం, పెద్దగులపాలెం, బోడిపాలెం, కేదార్లంక, మందపల్లి, ఏనుగుమహల్, మందపల్లి, కేదార్లంక, చినగులపాలెం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

నేడు రామచంద్రపురం మండల సర్వ సభ్య సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తారని ఎంపిడిఒ పద్మజ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షులు అంబటి భవాని అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.

వైసిపి నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి - మామిడికుదురు

వైసిపి పి గన్నవరం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా పాశర్లపూడి ఎంపిటిసి- 1, మండల ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్, నియోజకవర్గ తెలుగు రైతు విభాగం అధ్యక్షులుగా అప్పనపల్లికి చెందిన సీనియర్ నాయకులు తులాగోపాలకృష్ణను నియమిస్తూ గురువారం నియామక పత్రాలు అందజేశారు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు సిఫార్సు మేరకు ఈ నియామకాలు జరిగాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటము చేసి రైతులు, యువతకు అండగా ఉంటామన్నారు.

వేతన బకాయిల కోసం ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. అడిగిన వారందరికీ రెండు నెలల పాటు పనులు కల్పించాలని, రూ.300 వేతనం కచ్చితంగా ఇవ్వాలని, మేట్లకు పారితోషం ఇవ్వాలని, కూలీలకు చెల్లించాల్సిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులపకూర గోపాలకృష్ణ, బీర వెంకటేశ్వరరావు, గోడి భాస్కరరావు, ధోనం వీర్రాజు, సునీత, అనసూయ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన డిపిఒ

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దాపురపాడు, కొంగోడు గ్రామాల్లో డిపిఒ వి.రవికుమార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ తీరును ఆయన పరిశీలించారు. చెత్త సేకరణలో అమలు చేస్తున్న విధానాన్ని ఇఒపిఆర్‌డి సలాది వెంకట శ్రీనివాసరావు, కార్యదర్శి పి.వీరభద్రరావును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేకరణ కొరకు ప్రజల్లో అవగాహన కల్పించి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. గ్రామాలను పరిశుభ్ర తీర్చిదిద్దాలన్నారు.

డయేరియా నివారణకు చర్యలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని తాటిపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రంలో డయేరియా నివారణపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పర్యవేక్షకులు అహ్మద్ భాష మాట్లాడుతూ డయేరియా వ్యాధి భారిన పడిన వారికి డీహైడ్రేషన్ రాకుండా ఒఆర్‌ఎస్, జింకు బిళ్ళలు ఇవ్వాలన్నారు. కాచి చల్లార్చిన నీరు, ఉప్పు, పంచదార ద్రావణం, అన్నం పొంగు నీరు, పల్చటి మజ్జిగ, బార్లీ, కొబ్బరి బొండం నీరు క్రమ పద్ధతిలో ఇవ్వాలన్నారు. అలాగే తల్లిపాల ఆవశ్యకతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 51వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ సెంటర్లోని సమ్మె శిబిరం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు వర్షంలో నిలబడి నిరసన తెలిపారు. ఈ శిబిరం వద్ద ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనా లు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బాసిన భద్రరావు, ఆకుల రామకృష్ణ, వాకాడ భాస్కర్, అయ్యప్ప స్వామి, కె.వెంకటరమణ, మలిపెద్ది వీరభద్రరావు, శంకర్, సత్తిరాజు, పచ్చిపాల శ్రీను, డి.సత్తిరాజు, అరుణ్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యామిత్ర కిట్ల పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు, పిఠాపురం

గొల్లప్రోలు జడ్పి బాలికోన్నత పాఠశాలను సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర రాష్ట్ర పరిశీలకులు చుక్కా భాస్కర్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశారా? లేదా? అనే అంశాలపై ఆరా తీశారు. జూలై 5వ తేదీన విద్యార్థులంతా ప్రభుత్వం అందజేసిన యూనిఫాంను ధరించి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల రికార్డులు, మండల రిసోర్స్ కేంద్రంలో ఉన్న విద్యామిత్ర కిట్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే పిఠాపురంలోని బాదం మాధవరావు ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలను విద్యా మిత్ర రాష్ట్ర పరిశీలకులు చుక్కా భాస్కర్‌రావు తనిఖీ చేశారు. పాఠశాల రికార్డ్సును తనిఖీ చేశారు. ఈ పర్యటనలో సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి చామంతి నాగేశ్వరరావు, గొల్లప్రోలు ఎంఇఒ వెంకటశివప్రసాద్, ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Motor Accident Claims Tribunal (Hon'ble Prl. District Judge) W.G.Dt, Eluru
M.V.O.P.No. 370/2024
Between:
Bale Haritha & 2 others ...Petitioners
And
Motukuri Simhachalam & 2 others ...Respondents
పై నెంబరు గ్రంథంలో 1వ రెస్పాండెంట్:
మొటుకూరి సింహాచలం, S/o. నూకరాజు డ్రైవర్ ఆఫ్ లారీ బేరింగ్ No. Ap 39 UC 8389. R/o. D.No. 1-306, S.C. కాలని, జగన్నాధపురం విలేజ్, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా.
అను వారికి నోటీసు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట ది.03-07-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
C.V. Surya Krishna
Advocate
Tangellamudi, Eluru
Cell: 83416 64461
ఏలూరు
తేది:25-06-2025

పత్రికా ప్రకటన
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కె. గంగవరం మండలం, దంగేరు గ్రామ కాపురస్తులు, వ్యవసాయదారులు శ్రీ ప్రతిపాటి దొరయ్య వెంకట రమణమ్మ గార్ల కుమారుడు శ్రీ ప్రత్తిపాటి వెంకట సుబ్బారావు గారు మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా:
మా క్లయింటు శ్రీ ప్రత్తిపాటి వెంకట సుబ్బారావు గారికి ది. 01-09-1984వ సంవత్సరంలో దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తులు మా క్లయింటు పేరున దాఖలు పడినవి. అప్పటి నుండి సదరు దాఖలు పడిన ఆస్తులు మా క్లయింటు స్వాధీనంలో ఉన్నవి. దిగువ షెడ్యూల్ ఆస్తులకి ప్రభుత్వం వారు గతంలో పాస్ పుస్తకములు మా క్లయింటు పేరున మంజూరు చేసియున్నారు. సదరు ఆస్తులు ఇప్పటికీ మా క్లయింటు అనుభవంలోనే ఉన్నవి అని తెలియజేయుచున్నాము.
దిగువ షెడ్యూల్ ఆస్తులపై మా క్లయింటు శ్రీ పత్తిపాటి వెంకట సుబ్బారావుగారికి తప్ప ఇతరులు ఎవరికి, ఎటువంటి హక్కులు లేవని మరియు ఎవరు ఎటువంటి పత్రములు సృష్టించిన అవి అన్నియు చెల్లనేరవని, ఈ దిగు షెడ్యూలు దాఖలు ఆస్తులలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎవరు జోక్యం చేసుకున్నా వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు జరిపించబడునని, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులు ఎవరి స్వాధీనంలో ఉన్న అవి అన్నియు ఆక్రమణలు గానే పరిగణించబడునని తెలియజేయుచున్నాము. ఈ ప్రకటన జారీ చేసిన 15 రోజుల అనంతరం ఎవరు జోక్యం చేసుకున్నను, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.
షెడ్యూలు: Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పరిషద్ రామచంద్రాపురం తాలుకా, కపిలేశ్వరపురం పంచాయితీ ఏరియా ద్రాక్షారామ సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన దంగేరు గ్రామ పంచాయితీ ఏరియాలోని దంగేరు గ్రామం తాలుకా జిరాయితీ పల్లం:
జిల్లా: Dr.B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండలం: కె. గంగవరం, S.R.O.: ద్రాక్షారం గ్రామం: దంగేరు
1. రి.సర్వే నెం. 6/7 రు పూరా య.0-24ట్లు
2. రి.సర్వే నెం. 6/8 రు పూరా య.1-14ట్లులో పడమర వైపు య.0-14ట్లుకు హద్దులు:
తూర్పు: ఈ నెంబరులో భూమి. **పడమర:** ప్రత్తిపాటి వెంకటరమనమ్మగారి భూమి. **ఉత్తరం:** గారపాటి సత్యనారాయణమ్మ గారి భూమి. **దక్షిణం:** పంటబోది.
3. రి.సర్వే నెం. 25/1 రు పూరా య.1-53ట్లు
4. రి.సర్వే నెం. 25/2 రు పూరా య.1-27ట్లు
వెరసి నాలుగు నెంబర్లు మొత్తం య.3-18ట్లుకు హె.1.275ట్లు భూమి అందలి పాత రివాజులు హక్కులు ప్రకారం మాములు రివాజు నడక, నీటి మార్గపు హక్కులు అందలి సర్వంకి హక్కులు.
పిల్లా సూర్యప్రకాశరావు
పిల్లా పి.ఎల్.ఆర్.పి. రామయ్య,
రామచంద్రాపురం అడ్వకేట్స్, రామచంద్రాపురం
ది. 25-06-2025 సెల్: 9951435553

పేరు మార్పు/ సవరణ
నా కుమార్తె **రేఖ శ్రేష్ట,** D/o. **విజయ్‌కుమార్,** డోర్ నెం. 3-42/1, ఎస్.సి.కాలని, పేరవరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
ప్రస్తుతం నా కుమార్తె డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్‌లో ఆమె పేరు **రేఖ కావ్య** అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు **రేఖ శ్రేష్ట,** D/o. **విజయ్‌కుమార్** గా మార్పు చేయుట జరిగినది. నా కుమార్తె ఆధార్ కార్డు, విద్యా ఉద్యోగం ఇతర లావాదేవీలలో **రేఖ శ్రేష్ట** గా పిలవబడును. ఆధార్ విద్యా, ఉద్యోగంలో పేరు మార్పు కొరకు.

పాస్‌పోర్టు పోయినది
నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డో.నెం. 1-99/1, కాపురస్తులు, **తురక భవాని శంకర్ తండ్రి: ఏసురత్నం** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.V4832928** ది.15.06.2025వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం సమిశ్రగూడెం గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.
తురక భవాని శంకర్, తండ్రి: ఏసురత్నం
ఫోన్: 9640266463